7న ఉపాధ్యాయ దినోత్సవాలు

రాంగోపాల్‌పేట్‌: ఆల్ ఇండియా క్రిష్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 7న రవీంద్ర భారతిలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు సంస్థ జాతీయ అధ్యక్షులు గద్దపాటి విజయరాజు ఒక ప్రకటనలో తెలిపారు. యునెస్కో పిలుపు మేరకు ఈ ఉత్సవాలను నిర్వహిస్తూ విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించిన పలువురు ఉపాధ్యాయులకు అవార్డులు బహూకరిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ క్రిష్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, మాజీ వైస్ చైర్మన్ శంకర్ లూక్ తదితరులు హాజరవుతారన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌కి డాక్టరేట్


గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అవార్డును అందుకుంటున్న వి. సంతోషి

లాలాపేట: వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామర్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ వి. సంతోషి డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఈ మేరకు ఇటీవలే (సెప్టెంబర్ 30న) జరిగిన అంబేడ్కర్ వర్సిటీ 26వ స్నాతకోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, వీసీ ఘంటా చక్రపాణి చేతుల మీదుగా డాక్టరేట్‌ను అందుకున్నారు. అంబేడ్కర్ వర్సిటీ రిటైర్డు అధ్యాపకులు ప్రొ. సుధాకర్ పర్యవేక్షణలో 'గ్రీన్ బ్యాంకింగ్ ఇన్ ఇండియా ఏ స్టడీ ఆఫ్ ఎస్‌బీఐ అండ్ ఐసీఐసీఐ బ్యాంక్స్' అనే అంశంపై కామర్స్ విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు.

జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా డా. వరలక్ష్మి



బన్సీలాల్‌పేట్: జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా డాక్టర్ మంచాల వరలక్ష్మి నియమితులయ్యారు. రెండోసారి డాక్టర్ మంచాల వరలక్ష్మిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆదేశాలు జారీ చేశారు. ఉపాధ్యక్షురాలిగా నియమితులైన వరలక్ష్మి శుక్రవారం సికింద్రాబాద్‌లో విలేకరులతో మాట్లాడారు. రెండు దశాబ్దాల నుంచి జాగృతిలో నిబద్ధతతో పని చేస్తున్నానని, మరోసారి తనకు అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. రానున్న కాలంలో మరింత బాధ్యతతో ప్రజా సమస్యలపై నిరంతరం తన గళాన్ని వినిపిస్తానన్నారు. ప్రజా సమస్యలపై మరింత మెరుగైన పనితీరు కనబరుస్తూ జాగృతి బలోపేతంగా దిశగా ముందుకు సాగుతానన్నారు. రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో బాధ్యతతో పని చేస్తానన్నారు. భవిష్యత్‌లో ప్రజల పక్షాన పోరాడుతూ జాగృతి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానన్నారు. తనకు మరోసారి అవకాశం ఇచ్చిన కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలియజేశారు.

శిశువిహార్‌కు సామగ్రి అందజేత


ఫర్నీచర్, సామగ్రిని అందజేసిన జెక్‌కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

సనత్‌నగర్: జెక్‌కాలనీ సీనియర్ సిటిజన్స్ మరోసారి తమ ఉదారతను చాటుకున్నారు. ఏటా సీనియర్ సిటిజన్స్ స్వతహాగా ముందుకొచ్చి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. అందులో భాగంగా జెక్‌కాలనీ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్టేట్‌హోమ్‌లోని శిశువిహార్‌కు అవసరమైన ఫర్నీచర్, 15 లీటర్ల సామర్థ్యంతో కూడిన 2 గీజర్స్, ఐదు సీలింగ్ ఫ్యాన్స్, 25 మ్యాట్స్ తదితర సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు గంగాధర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వర్‌రావు, పాండురంగారావు, ఎంఎస్ఆర్‌మూర్తి, నర్సయ్య, వేణుగోపాల్‌రావు, ప్రకాష్‌రావు, సామ్యూల్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దమ్మ దీక్ష భూమిని దర్శించుకున్న స్వేరోస్ నాయకులు

లాలాపేట: సికింద్రాబాద్ శాంతినగర్ చెందిన పలువురు స్వేరోస్, అంబేడ్కర్ సంఘం నాయకులు గురువారం మహారాష్ట్ర నాగ్‌పూర్‌లోని దమ్మ దీక్ష భూమిని సందర్శించారు. గౌతమ బుద్ధుడిని స్మరించుకుంటూ కొంత సేపు ధ్యానంలో గడిపారు. ఈ సందర్భంగా స్వేరోస్ నగర కార్యదర్శి కుమార్ షాను మాట్లాడుతూ 1956 అశోక విజయదశమిని పురస్కరించుకొని నాగ్‌పూర్‌లో ఆ రోజు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ బౌద్ధమతం స్వీకరించారు. నాటి నుంచి నేటి వరకు ప్రతీ అశోక విజయదశమికి దీక్ష భూమిలో ప్రత్యేక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో విఠల్‌రావు, యాదగిరి తదితరులున్నారు.


ప్రసన్న వెంకన్నస్వామి ఆలయంలో జమ్మిచెట్టుకు పూజలు


చిలకలగూడలో రావణదహనంలో పాల్గొన్న ఎమ్మెల్యే పద్మారావు, కార్పొరేటర్ సామల హేమ తదితరులు


అడ్డగుట్ట: పహాడీ హనుమాన్ ఆలయం వద్ద కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్, కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మి


లాలాపేట: బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీకచంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న బీజేపీ నేతలు


బేగంపేట ప్రకాష్‌నగర్ భూలక్ష్మి ఆలయంలో..


బోయిన్‌పల్లిలో జమ్మి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీగణేశ్, మల్లారెడ్డి, గ్రామ పెద్దలు


ఎమ్మెల్యే పద్మారావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ కంది శైలజ తదితరులు


తుకారాంగేట్‌లో రావణ దహనానికి పెద్దఎత్తున హాజరైన ప్రజలు


బేగంపేట అల్లంతోటబావిలో దహనానికి సిద్ధంగా ఉన్న రావణుడు


కనకదుర్గా దేవాలయంలో యజ్ఞంలో పాల్గొన్న భక్తులు

అంబరాన్నంటిన విజయదశమి సంబరాలు

• జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు • సందడిగా రావణ దహనం

విజయదశమి సంబరాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఆలయాలతో పాటు ఆయా ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన దుర్గామాత మండపాల వద్ద ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆయా చోట్ల గురువారం ఉదయం జమ్మిచెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. రావణదహన కార్యక్రమాన్ని వీక్షించేందుకు అశేష భక్తజనం తరలివచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, భక్తులు హాజరయ్యారు. జమ్మిచెట్టుకు శమీపూజ నిర్వహించారు. 11 రోజుల పాటు రోజులకొక అలంకారంలో విశేష పూజలందుకున్న దుర్గామాతను మేళతాళాలు, డప్పు వాయిద్యాల నడుమ గంగమ్మ ఒడికి చేర్చారు.

–సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ జోన్ బృందం


ఉజ్జయినీ మహంకాళి అమ్మవారు


రాజరాజేశ్వరీదేవి..

మహానుభావులు పుస్తకావిష్కరణ


మహానుభావులు పుస్తకావిష్కరణలో అతిథులు

సనత్‌నగర్: రచయిత నందిరాజు రాజరాజేశ్వరి రచించిన 'మహానుభావులు' పుస్తకావిష్కరణ కార్యక్రమం జెక్‌కాలనీలోని గాంధీవనంలో జరిగింది. విశ్వమానవ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సోమా వెంకట్, వ్యవస్థాపకుడు మస్తాన్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రీన్‌సిటీ అధినేత కే. సుబ్బరాజు పుస్తకావిష్కరణ చేయగా, సీహెచ్.అనంతరెడ్డి, డాక్టర్ మల్లు ప్రసాద్, విశ్వనాథరాజు, తెలంగాణ బాలోత్సవం కార్యదర్శి సోమయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమా వెంకట్ మాట్లాడుతూ.. విశ్వ మానవ సంక్షేమ సంఘం 1987లో స్థాపించబడి 38 ఏళ్లుగా సేవ చేస్తున్నట్లు చెప్పారు. తాము మురికివాడల్లో ఆంధ్రా, తెలంగాణ రాష్ట్రాల్లో 62 ట్యూషన్ సెంటర్లు నడుపుతున్నామని, వీటి ద్వారా పిల్లలకు చదువుతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సమయపాలన, మానవత్వం, భారతీయ సంస్కృతిపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. అవేకాకుండా స్వచ్ఛ భారత్, ట్రాఫిక్‌పై అవగాహన కల్పిస్తున్నామన్నారు. అనంతరం మస్తాన్‌రావు, జెక్‌కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు మల్లు ప్రసాద్ మాట్లాడారు. విశ్వ మానవ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మురికివాడల్లో ఎక్కువగా బీసీలు, ఎస్సీ, ఎస్టీలు ఉన్నచోట ట్యూషన్ సెంటర్లను ప్రారంభించి సేవలు అందించడం శుభపరిణామం అన్నారు. మహానుభావులు పుస్తకంలో గాంధీ, నెహ్రూ, తిలక్, గోఖలే, పొట్టి శ్రీరాములు, అంబేడ్కర్, దామోదరం సంజీవయ్య లాంటి స్వతంత్ర్య సమరయోధులు, ఐన్‌స్టీన్, ఎడిసన్, సీవీ రామన్ లాంటి వారి చరిత్రలు, మంచినీతి కథలు ఉన్నాయని చెప్పారు.

ఇరిసెట్‌లో స్వచ్ఛభారత్

లాలాపేట: తార్నాకలోని ఇండియన్ రైల్వేస్ టెలీ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్(ఇరిసెట్)లో స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా అక్టోబర్ 1 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న స్వచ్ఛత పఖ్వాడా కార్యక్రమం ప్రారంభమైంది. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని గురువారం ఇరిసెట్ డైరెక్టర్ జనరల్ శరద్‌కుమార్ శ్రీవాస్తవ గాంధీ చిత్రపటానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇరిసెట్‌లో పరిసరాల పరిశుభ్రతకు చెత్తను తొలగించారు. స్క్రాప్ మెటీరియల్‌ను గుర్తించి పారవేశారు. 15 రోజుల పాటు స్వచ్ఛత అంశంపై వ్యాస రచన పోటీలు, ఆన్‌లైన్ వక్తృత్వ పోటీలు వంటి వివిధ కార్యక్రమాలను చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిసెట్ అధికారులు, ట్రైనీ అధికారులు పాల్గొన్నారు.


శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న ఇరిసెట్ అధికారులు

సింధీల జనాభాపై సీసీఎంబీ పరిశోధన

లాలాపేట: భారతదేశ పశ్చిమ తీరం వైవిధ్యభరితమైన మానవ జనాభాకు నిలయంగా ఉంది. పశ్చిమ తీరంలో నివసిస్తున్న సింధీ జనాభా చరిత్రపై మొట్టమొదటగా హైత్రూపుట్ జన్యు అధ్యాయనాన్ని హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్‌- సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ (సీసీఎంబీ) భట్నాగర్ ఫెలో డాక్టర్ కుమారస్వామి తంగరాజ్, డాక్టర్ లోమస్ కుమార్ బృందం అధ్యయనం చేశారు. సింధీ జనాభా సాధారణ వంశపారంపర్యత, స్థానిక సమీకరణ, వలస చరిత్ర తదితర విషయాలను పరిశీలించారు. పరిశోధకులు 6 లక్షల డీఎన్ఏ మార్కర్లను ఉపయోగించి ఆధునిక విశ్లేషనాత్మక పద్ధతుల ద్వారా సింధీ జన్యు డేటాను రూపొందించారు. సింధీ జనాభాను వీరి అధ్యయనం గత సెప్టెంబర్ 30న హ్యూమన్ జెనోమిక్స్ ప్రముఖ జర్నల్‌లో ప్రచురించారు. భారత దేశం పశ్చిమ తీరంలోని సింధీ జనాభా ప్రత్యేకమైన జన్యు అలంకరణను కల్గి ఉన్నట్లు తమ పరిశోధనలో తేలిందని తంగరాజ్ అన్నారు. ఇది పాకిస్తాని సింధీల నుంచి భిన్నంగా ఉందన్నారు. వారు పాకిస్తాన్ నుంచి వచ్చిన బురుషో, హజారా లాంటి సమూహంపై జన్యుపరమైన అనుబంధాలను, కొంకణి వంటి స్థానిక జనాభాతో ఇటీవలి జన్యు సమ్మేళనాన్ని చూపుతారని డాక్టర్ కుమారస్వామి తంగరాజు పేర్కొన్నారు.

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

సనత్‌నగర్: ఐడీపీఎల్ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ ఫీడర్ మరమ్మతుల కారణంగా శనివారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని గ్రీన్‌ల్యాండ్స్ ఏడీఈ వంశీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు భరత్‌నగర్ ఫీడర్ పరిధిలోని మూసాపేట హెచ్‌పీరోడ్డు, లక్ష్మీకళ థియేటర్ ఏరియా, శ్రీరాములు థియేటర్ ఏరియా, అశ్విని హెయిర్ ఆయిల్ లేన్ ప్రాంతాల్లో విద్యుత్ కోత ఉంటుందని పేర్కొన్నారు.

5న దసరా సమ్మేళనం

బోయిగూడ ముదిరాజ్ సంఘంలో అలయ్ బలయ్


మాట్లాడుతున్న ముదిరాజ్ మహాసభ నాయకులు

బన్సీలాల్‌పేట్: సికింద్రాబాద్ బోయిగూడ ముదిరాజ్ సంఘంలో ఈ నెల 5న 93వ దసరా సమ్మేళనం- అలయ్ బలయ్, నవాడ ముత్తయ్య ముదిరాజ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్నట్లు ముదిరాజ్ మహాసభ నాయకులు తెలిపారు. శుక్రవారం బోయిగూడ ముదిరాజ్ సంఘంలో విలేకరుల సమావేశంలో ముదిరాజ్ మహాసభ నాయకులు మాట్లాడారు. తెలంగాణ జిల్లాలతో పాటు నగర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున ముదిరాజ్ కులస్తులు ఈ కార్యక్రమానికి హాజరవుతారని చెప్పారు. దసరా సమ్మేళనం, అలయ్ బలయ్, సామూహిక సత్యనారాయణ వ్రతాలు, వివాహ పరిచయ వేదిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌లు హాజరవుతున్నట్లు చెప్పారు. అలయ్ బలయ్, నవాడ ముత్తయ్య జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడానికి విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నామని వారు వివరించారు. సమావేశంలో ముదిరాజ్ మహాసభ నాయకులు గొడుగు ఆంజనేయులు, దొడ్ల సదానంద్, సురేందర్, శ్రీనివాస్, శ్రీకాంత్, మోహన్, రాజేంద్రప్రసాద్, నర్సింగ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఆరు పాలపిట్టలను రక్షించిన పక్షి ప్రేమికులు


పాలపిట్టలను స్వాధీనం చేసికున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు

రాంగోపాల్‌పేట్: దశరా పండుగ సందర్భంగా పాలపిట్టను చూస్తే అదృష్టమని బావిస్తారు. అలాంటి వాళ్ల కోసం కొంత మంది వ్యాపారులు పాలపిట్టలను పంజరాల్లో బందించి ఉంచగా, పక్షి ప్రేమికులు వాటిని రక్షించారు. గురువారం గ్రేటర్ హైదరాబాద్ సొసైటీ ఫర్ ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ టూ అనిమల్స్ సంస్థ కో ఆర్డినేటర్ సొదారాం బండారి, ప్రతినిధులు దినేష్ అంచలియా, మహిప్‌జైన్, తాకీ అలీ, సిద్ధామ్ బండారి, అక్షత్‌జైన్, విశాల్, వరద్, అరిహంత్, ప్రతీక్ తదితరులు నగరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. దశరా పండుగ సందర్భంగా అబిడ్స్‌లో నయిబ్‌పెట్స్ షాపులో ఓ వ్యాపారి రూ.3వేలకు పాలపిట్టను విక్రయిస్తుండగా గుర్తించి దాన్ని స్వాధీనం చేసికున్నారు. అలాగే తాడ్‌బంద్ హనుమాన్ ఆలయంలో మూడు, మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి, ఆర్కేపురం అష్టలక్ష్మి ఆలయంలో ఒక పక్షిని రక్షించారు. వాటిని సంస్థకు చెందిన వెటర్నరీ డాక్టర్ చైతన్య పరిశీలనలో ఉంచారు. ఈ ఆరు పక్షులు డీహైడ్రేషన్‌తో పాటు ఒత్తిడికి గురయ్యాయని చికిత్స అనంతరం వాటిని వదలి పెడతామని సంస్థ ప్రతినిధులు తెలిపారు. పక్షులు, పాములను స్వేచ్ఛగా తిరగకుండా ఇలా బంధించి హింసించడం నేరమని వారు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో ముగిసిన బ్రహ్మోత్సవాలు


పద్మావతి గోదా సమేత ప్రసన్న వేంకన్నస్వామి

చిలకలగూడ: శ్రీనివాసనగర్ శ్రీగిరి ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ 48వ వార్షిక బ్రహ్మోత్సవాలు భక్తిశ్రద్ధలతో ముగిశాయి. తొమ్మిది రోజుల పాటు నిర్వహించిన వేడుకల్లో శ్రీవారి వాహనసేవలు, ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను వేలాది మంది భక్తులు వీక్షించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వేదపండితుల నేతృత్వంలో మహాపూర్ణాహుతి, కలశాభిషేకం, చక్రతీర్థం, శ్రీపుష్పయాగం, స్వామివారి కల్యాణోత్సవం, దేవతోద్వాసనం, ద్వాదశరాధన, ఉత్సవ పరిసమాప్తి తదితర కార్యక్రమాలను నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న రుత్విక్కులకు ఆలయ నిర్వాహకులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన భక్తులు, ప్రజలు, ఆధ్యాత్మిక వేత్తలు, పలు విభాగాల అధికారులు, సిబ్బందికి ఈఓ రాజేశ్‌కుమార్, ఆలయ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు బసవరాజు శ్రీనివాస్, వేణుగోపాలరావులు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ ప్రతినిధులు బాలభాస్కర్, లక్ష్మీనారాయణ, ఆత్మారామసూర్య సుబ్రహ్మణ్యం, నారాయణన్, శివశంకరన్, సుజయ్ ప్రకాశ్, షణ్ముఖరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ థెరిస్సా మూడో అలుమ్నీ మీట్‌కు ఏర్పాట్లు


అలుమ్నీమీట్ కరపత్రాన్ని విడుదల చేస్తున్న పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ప్రతినిధులు

సనత్‌నగర్: సెయింట్ థెరిస్సా పాఠశాల పూర్వ విద్యార్థుల మూడవ మెగా అలుమ్నీ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు పూర్వ విద్యార్థుల అసోసియేషన్ కమిటీ సభ్యులు స్పష్టం చేశారు. జెక్‌కాలనీలో జరిగిన కార్యక్రమంలో అలుమ్నీ మీట్‌కు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు యల్లావుల చక్రధర్‌యాదవ్ మాట్లాడుతూ.. ఏటా పూర్వ విద్యార్థులు ఒకచోట చేరి స్నేహభావాన్ని చాటి చెబుతున్నామన్నారు. దీని ద్వారా ఎన్నో మధురానుభూతులు సొంతం చేసుకుంటున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివయాదవ్, ధనశేఖర్‌రెడ్డి, చెంగల్వ శ్రీనివాస్‌కుమార్, బన్సీ నారాయణసింగ్ తదితరులు పాల్గొన్నారు.

మహాత్మాగాంధీకి ఘన నివాళి


బాపూజీ, శాస్త్రిలకు నివాళులర్పిస్తున్న అమరావతి విద్యాసంస్థల ప్రతినిధులు


చిలకలగూడలో శ్రద్ధాంజలి ఘటిస్తున్న కార్పొరేటర్ హేమ, బీఆర్ఎస్ నాయకులు


గాంధీకి నివాళులు అర్పిస్తున్న సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్


గాంధీకి నివాళులర్పిస్తున్న మర్రి శశిధర్‌రెడ్డి

గాంధీ జయంతి సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీకి యావత్ ప్రజానీకం ఘన నివాళులు అర్పించింది. భారతజాతికి ఆయన సేవలను కీర్తించింది. వాడవాడలా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు ప్రజలు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. వివిధ పార్టీల రాజకీయ నాయకులు పలుచోట్ల జరిగిన గాంధీజీ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

–సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ జోన్ బృందం


సనత్‌నగర్ శివాజీనగర్‌లో ..


మహాత్మగాంధీ విగ్రహానిక నివాళులర్పిస్తున్న గాంధీ సూపరింటెండెంట్ ప్రొ.వాణి


బాపూజీ విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న గాంధీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొ. ఇందిర తదితరులు


జెక్‌కాలనీలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో మల్లు ప్రసాద్